పాఠశాలలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 : బీర్కూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీసీ గురుకుల బాలుర పాఠశాలను సబ్ కలెక్టర్ కిరణ్మయి శనివారం తనిఖీ చేశారు. పాఠశాలల ఆవరణను పరిశీలించారు. బీసీ గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లలో బ్లీచింగ్ వేయకుండా ఎలా ఉంచుతున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ లత, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

బిచ్కుంద కాలేజీని ఆదర్శంగా తీసుకోవాలి

సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపక

బిచ్కుంద, సెప్టెంబర్ 28: పచ్చదనం విషయంలో ఇతర కాలేజీలు బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శంగా తీసుకోవాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. బిచ్కుంద కాలేజీని ఆమె శనివారం సందర్శించారు. కాలేజీ ప్రాంగణంలో తిరిగి పరసరాల శుభ్రత, పచ్చదనం చూసి సంతోషం వ్యక్తంచేశారు. కాలేజీ స్వయం ప్రతిపత్తి హోదాను పొందడంపై ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బందిని అభినందించారు. కాలేజీ అధ్యాపక బృందం, సిబ్బంది కలిసి సబ్ కలెక్టర్‌ను సన్మానించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు

ఎన్జీవోస్ సభ్యత్వం తీసుకుంటున్న రెవెన్యూ ఉద్యోగులు

కామారెడ్డి, సెప్టెంబర్ 28 : టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో రెవెన్యూ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకటర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పలు ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కల్చరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఈసీ మెంబర్ సాయినాథ్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

రేబిస్‌పై అవగాహన ఉండాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 28 : రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో 'ప్రపంచ రేబిస్ దినోత్సవం' సందర్భంగా శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రేబిస్ ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. కుక్క కాటుకు గురికాకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుక్క కరిచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని అన్నారు. విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.

రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడాలి..

రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలన్నారు. అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంచాలని సూచించారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో 35 మంది నుంచి రక్తాన్ని సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీవో రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రాజన్న, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపే ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించేలా బోధించాలి

భిక్కనూరు, సెప్టెంబర్ 28 : ట్రిపుల్ ఐటీలో సీటు సాధించేలా విద్యార్థులకు బోధించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. భిక్కనూరు కేజీబీవీని కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, విద్యాబోధన తదితర అంశాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు, మిగతా సిబ్బంది ప్రతిరోజూ సంతకాలు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ రిజిస్టర్‌ను పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రంగనాథన్‌రావు, జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ దుర్గాప్రసాద్, డిప్యూటీ ఈఈ స్వామి దాస్, జిల్లా పశువర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నస్రుల్లాబాద్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి దయానంద్

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు మండల ప్రత్యేకాధికారి దయానంద్ సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీవో సూర్యకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవ్‌రావు తదితరులు ఉన్నారు.

జిల్లాకు రూ. 6 కోట్ల నిధులు విడుదల

కామారెడ్డి, సెప్టెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లాకు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా రూ.6,53,68,802 నిధులు విడుదలైనట్లు డీపీవో శ్రీనివాస్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో నుంచి ట్రాక్టర్ ఈఎంఐ కోసం రూ. 19,73,431, స్వచ్ఛదనం పచ్చదనం కోసం రూ. 2,76,49,076, మల్టీపర్పస్ వర్కర్స్ రెమ్యునరేషన్ కోసం 1,982 మందికి రూ.1,99,52,295 నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులను గ్రామ పంచాయతీల స్టేట్ ఫైనాన్షియల్ ఫండ్ అకౌంట్లలో జమైనట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 28 : మండలంలోని బోర్లంలో ఉన్న దళితవాడ ప్రాథమిక పాఠశాలలో 12 ఏండ్లుగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు భూమేశ్‌ను బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ గ్రామస్తులతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగభూషణం, మన్నెచిన్న సాయిలు, నాగవ్వ, సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సరైన సమయంలో టీకాలు ఇప్పించాలి

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 28: కుక్కలు, జీవాలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించాలని, అప్పుడే వాటి నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులు నియంత్రణలోకి వస్తాయని ఎల్లారెడ్డి ఇన్‌చార్జి ఏడీఏ డాక్టర్ రవి అన్నారు. ఎల్లారెడ్డి వెటర్నరీ దవాఖానలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా కుక్కలకు శనివారం టీకాలు వేశారు. కుక్కల జోలికి వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, సిబ్బంది రమేశ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో రంగనాథ్‌రావు

కామారెడ్డి, సెప్టెంబర్ 28 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు వయోవృద్ధుల హక్కులు, పోషణపై శనివారం అవగాహన వాకథాన్ నిర్వహించారు. కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్‌రావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు కోసం ప్రతిజ్ఞ చేయించామన్నారు. వయోవృద్ధుల ఆరోగ్యం కోసం మంచి ఆహారం, శారీరక వ్యాయామ అవసరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి రాగి జావ, కమలం పండ్లు అందజేశారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పున్న రాజేశ్వర్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీలు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

ఎల్లారెడ్డిలో లోక్ అదాలత్‌లో పాల్గొన్న అధికారులు

బాన్సువాడలో మాట్లాడుతున్న జడ్జి కుమారి భార్గవి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28: జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక అన్నారు. కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులను ఇరువర్గాల సమ్మతితో పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, న్యాయవాదులు గోపాల్‌రావు, పద్మ పండ రి, నాగం సాయిబాబా, పలువురు పోలీసు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

310 కేసులు రాజీ..

బాన్సువాడ, సెప్టెంబర్ 28 : బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్‌లో పోలీస్, ఎక్సైజ్, బ్యాంకు కేసులు, ఎస్టీ, ఎస్సీ యాక్టు తదితర 310 కేసులను మున్సిఫ్ కోర్టు సివిల్ న్యాయవాది కుమారి టీఎస్ వీ భార్గవి ఆధ్వర్యంలో పరిష్కారం అయ్యాయి. అసోసియేషన్ ప్రెసిడెంట్ న్యాయవాదులు లక్ష్మీనారాయ ణ, ఏజీపీ ఎంఏ ఖలీల్, మోహన్‌రెడ్డి, ఆనంద్, మొగుల య్య, బాలరాజు, డీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్, పట్టణ ఎస్‌హెచ్‌వో అశోక్, బీర్కూర్ ఎస్సై నర్సింహులు, ఏఎస్సై వెంకట్రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 : బీర్కూర్‌లోని శ్రీబాలాజీ స్వీట్ షాప్‌లో కుళ్లిపోయిన స్వీట్లు, ఆహార పదార్థాలను అమ్ముతున్నారని గ్రామానికి చెందిన అనిల్ కుమార్ తహసీల్దార్ లతకు శనివారం ఫిర్యాదు చేశాడు. ఈ నెల 23వ తేదీన దుకాణంలో స్వీట్స్ కొనుగోలు చేయగా బూజు, దుర్వాసన వచ్చాయని షాపు యజమానికి తెలుపగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని పేర్కొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి/నస్రుల్లాబాద్/మాచారెడ్డి/లింగంపేట (తాడ్వాయి), సెప్టెంబర్ 28 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో శనివారం భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. భగత్‌సింగ్ చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవి యాదవ్, బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు భానుప్రసాద్, కౌన్సిలర్లు కృష్ణాజిరావు, నాయకులు స్వామి, నరేశ్, భాను, రాజ్ కుమార్, బాలస్వామి, రవి, విశాల్, బాలకిషన్, సత్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. తాడ్వాయి మండలంలోని ఎంద్రియాల్ గ్రామంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, శివానంద్‌గౌడ్, జయపాల్‌రెడ్డి, కరుణాకర్, బాపూరావు, సవీన్‌రెడ్డి, కిష్టారెడ్డి, సాయిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్‌లో భగత్ సింగ్ జయంతిని యువకులు నిర్వహించారు. కార్యక్రమంలో శశికాంత్, అనిల్, ప్రవీణ్, మధు, రాజు, కిరణ్ తదితరులు ఉన్నారు. మాచారెడ్డి మండలంలోని ఘన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భగత్‌సింగ్, గుర్రం జాషువ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు చేసిన సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శారద, మంజూరాణి, అంజలి, రమ, రజిత, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

బీర్కూర్‌లో భగత్ సింగ్ జయంతి నిర్వహిస్తున్న యువకులు

ఎంద్రియాల్‌లో..

విండో అభివృద్ధికి సహకరించాలి

బాన్సువాడలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి

తాడ్వాయిలో మాట్లాడుతున్న డీసీఎంఎస్ డైరెక్టర్ కపిలేశ్‌రెడ్డి

రాజంపేటలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్

గాంధారి, సెప్టెంబర్ 28: సహకార సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గాంధారి సింగిల్ విండో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం విండో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. విండో ఆదాయ వ్యయాలను సీఈవో గాండ్ల సాయిలు చదివి వినిపించారు. రైతులు తీసుకున్న రుణాలను చెల్లించాలని కోరారు. రైతుల మేలు కోసం నేరల్, పేట్ సంగెం గ్రామాల్లో త్వరలో గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్త సొసైటీ భవనంలో దుకాణ సముదాయాలను నిర్మించామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఉద్దలోసింగ్, డైరెక్టర్లు దొల్లు సాయిలు, నెహ్రూ, శివాజీ, గణపతి, పోచయ్య, జనార్దన్‌గౌడ్, అర్జయ్య, గాండ్ల సాయిలు, రైతులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి..

లింగంపేట(తాడ్వాయి)/రాజంపేట్/బాన్సువాడ టౌన్, సెప్టెంబర్ 28 : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని తాడ్వాయి విండో మహాజన సభలో సభ్యులు తీర్మానించారు. విండో చైర్మన్, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్ రెడ్డి అధ్యక్షతన విండో మహాజన సభను శనివారం నిర్వహించారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, నందివాడ, కృష్ణాజివాడ, చందాపూర్, ఎంద్రియాల్ గ్రామాల్లో గోదాములు నిర్మించాలని కోరుతూ తీర్మానించారు. రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో యూరియా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమావేశంలో విండో పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. రాజంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్ మాట్లాడుతూ.. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్లు బాలయ్య, శ్రీరామ్ సురేశ్, బాగయ్య, శ్రీనివాస్, సాయిబాబా, శ్రీను, సిద్ధిరాములు, ప్రభు, సిద్ధయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలోని సొసైటీ భవనంలో రైతులు, సొసైటీ డైరెక్టర్లు, అధికారులతో మహాజన సభను నిర్వహించారు. ఎలాంటి షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో నారాయణరెడ్డి, సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సొసైటీ నిధులు దుర్వినియోగం

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 : బీర్కూర్ మండలం బైరాపూర్‌లో ప్రాథమిక సహకార సంఘంలో శనివారం మహాజన సభ నిర్వహించారు. ఐదు నెలల జమా ఖర్చులపై రైతులు వివరాలు అడగగా చైర్మన్, సేల్స్‌మెన్, ఒక డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ భర్త రూ.6లక్షల 82వేలు వారి సొంతానికి వాడుకున్నట్లు సీఈవో భూమయ్య తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలలో ఆడిట్ అధికారులు ఆడిట్ చేయగా అధికారులకు విషయం చెప్పామని, నోటీసులు ఇచ్చి వారి దగ్గర నుంచి వసూలు చేయిస్తామని భూమయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్ 200/- మాత్రమే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మొరం తవ్వకాలను నిలిపివేయాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న గండిమాసానిపేట్ గ్రామస్తులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 28: అక్రమంగా చేపడుతున్న మొరం తవ్వకాలను నిలిపివేయాలని కోరుతూ గండిమాసానిపేట్ గ్రామస్తులు ఆర్డీవో మన్నె ప్రభాకర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎల్లారెడ్డి బల్దియా పరిధిలోని ఐదో వార్డు శివారులో ఉన్న పందిరేనే కుచ్చపై పలువురు అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారని తెలిపారు. వెంటనే తవ్వకాలను నిలిపివేయించి, సర్వే చేపట్టి హద్దులను ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

దుస్తులను పంపిణీ చేస్తున్న శ్రీరాంకుమార్

మద్నూర్, సెప్టెంబర్ 28: మండలంలోని లచ్చన్ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు మద్నూర్‌కు చెందిన శ్రీరాంకుమార్ గుప్తా దసరా పండుగ సందర్భంగా శనివారం దుస్తులను పంపిణీ చేశారు. అతడిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం మారుతి, ఉపాధ్యాయులు శివరాం, సునీల్, సురేశ్, భారతి, లక్ష్మణ్, సంతోషీరాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

లింగంపేట, సెప్టెంబర్ 28: మండలంలోని ముంబాజీపేట తండాకు చెందిన మంజ దాసోదికి మంజూరైన రూ.60వేల విలువైన చెక్కును కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షుడు సుప్పాల రాజు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నగేశ్, నాయకుడు భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 28: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. మండలంలోని రాఘవపల్లి, కన్నారెడ్డి, ధర్మారెడ్డి, మాసన్‌పల్లి, లింగంపల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

నిజాంసాగర్, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను పరీక్షించారు. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అనిత, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీకేఎస్ కార్యవర్గం ఎన్నిక

అడ్లూర్ ఎల్లారెడ్డి బీకేఎస్ నూతన కార్యవర్గ సభ్యులు

రామారెడ్డి, సెప్టెంబర్ 28: సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) నూతన కార్యవర్గాన్ని శనివా రం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సంకరి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా దుబ్బాక నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరేశ్, సంయుక్త కార్యదర్శిగా ఎడ్ల నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్, సంతోష్, మహేశ్, భాస్కర్, రాంచంద్రం, రవి గౌడ్, సలహాదారులుగా రాజిరెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మండల కమిటీలో సభ్యులుగా బాల్‌రాజ్, సుధాకర్‌ను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

హక్కులపై అవగాహన కల్పిస్తున్న బాలల పరిరక్షణ విభాగం సభ్యులు.

లింగంపేట, సెప్టెంబర్ 28: బాలల హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బాలల పరిరక్షణ విభాగం సభ్యులు సూచించారు. మండ ల కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని, బడీడు పిల్లలతో పనులు చేయిస్తే శిక్ష తప్పదని హెచ్చరించా రు. బాలల హక్కులకు భంగం కలిగించే వారి స మాచారాన్ని 1098కి ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సభ్యులు మోహన్‌నాయక్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.